


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

గురువారం 26 జూన్ 2025

పేజీలు - 09


# పాతవాటికే... పచ్చజెండా..!



- 2019 కి ముందు అర్థాంతరంగా ఆగిపోయిన పనుల నిర్మాణానికి ఆమోదం
- 2028 ఫిబ్రవరి 2 వరకు గడువు
- 108 ఏపీఆర్ఆర్ పనులు రూ.224.06 కోట్లతో అంచనా
- కనిపించని పురోగతి
- మంజూరు 1230..
- పూర్తయినవి 979 పనులు

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. అయితే నిర్మాణం పనులు ఆశించిన మేర ముందుకు సాగటం లేదు. నిధుల కొరతతో అధికారులు చేతులెత్తేశారు. గ్రామాలలో పెద్దఎత్తున సిమెంట్ రహదారులు, మెటల్‌రోడ్లు, కాంపౌండ్ వాల్, మురుగు కాలువలతో పాటు గోవులను రక్షించే ఆలోచనతో గోశాలల నిర్మాణాలు చేపట్టారు. 2024 అక్టోబర్ లో ప్రారంభించిన పల్లెపండుగ పనులు కూడా ఆశించిన పురోగతి లేదనే చెప్పాలి. జిల్లా వ్యాప్తంగా గత ఆర్థిక సంవత్సరంలో రూ.117.30 కోట్ల విలువైన 1230 నిర్మాణ పనులు చేపట్టేందుకు నిర్ణయించింది. అయితే అనుకున్న విధంగా ముందుకు సాగలేదు. పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. దీనిపై ప్రభుత్వం స్పందించింది. పనులు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ అవసరం మేరకు అత్యవసర నిధులు విడుదల చేసింది. అయినా కేవలం 979 పనులు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది. తాజాగా 2018-19లో అప్పటి ప్రభుత్వంలో చేపట్టి అసంతపూర్తిగా ఉన్న పనులకు కూడా ప్రస్తుతం ప్రభుత్వం ఆమోదం తెలిపానట్లు తెలుస్తోంది. రూ.224 కోట్లతో 108 పనులకు పచ్చజెండా ఊపినట్లు సమాచారం.

# మైదుకూరుకు రాష్ట్రస్థాయి గుర్తింపు

- పాడిపంటలకు పుట్టినిల్లు.. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం..
- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- ఎమ్మెల్యే, ఎస్పీ, జేసీ లతో కలిసి.. మైదుకూరు నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశం




**మైదుకూరు - మేజర్‌న్యూస్ :** వ్యవసాయ, ఉద్యాన, పశుసంపదకు పుట్టినిల్లు అయిన మైదుకూరు నియోజకవర్గానికి.. రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. బుధవారం మైదుకురు పట్టణంలోని శ్రీ శ్రీనివాస కల్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన మైదుకూరు నియోజకవర్గ స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మైదుకురు తోపాటు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అధితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సంతృప్త స్తాయిలో అందుతున్నాయన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ, మార్కెటింగ్ రంగాల అభివృద్ధితో పాటు భవిష్యత్తులో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి ఎంత ప్రాధాన్యతను ఇస్తున్నారో మైదుకూరు నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అన్నదాతకు అన్నివిధాలా వెన్నుదన్నుగా నిలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం అభినందనీయం అన్నారు. బడ్జెట్ తో సంబంధం లేకుండా.. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 40-60 కోట్ల మేరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని.. ఆయా మండలాలు, గ్రామాల అభివృద్ధిపై అధికారులు, ...మిగతా 2పేజీలో

# సాగునీటికి గంపెడాశతో కెసి రైతులు



**రాజుపాళెం,మేజర్ న్యూస్:** బీడు సీమ పొలాల్లో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కనుంది కెసి పంట కాలువలకు నీరు చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయిఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు శ్రీశైలం రిజర్వాయర్లకు వరద నీరు వచ్చి చేరుతోంది అనుకున్న మేర నీటి ప్రవాహం రిజర్వాయర్‌కు చేరుకోవాలని కెసిరైతులు గంపెడు ఆశతో ఉన్నారు . కడప జిల్లాలో చాపాడు, కెసికెనల్ ప్రధాన కాలువల ఆయకట్టు రైతులకు ఈఏడు అనుకున్న సమయానికి సాగునీటిని విడుదల చేస్తారని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం, సుంకేసుల రిజర్వాయర్లో సమృద్ధిగా నీరు ఉన్నప్పుడే కెసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వర్షాలు లేక దిక్కులు చూస్తున్న రైతాంగానికి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రిజర్వాయర్లకు వరద నీరు చేరుతుండడంతో రైతులు ఊరట చెందుతున్నారు తెలంగాణ రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్టు సమృద్ధిగా వరద నీరు చేరుతుండడంతో శ్రీశైలం రిజర్వాయర్‌కు 54362 వేల క్యూసెక్కుల వరద నీరువస్తుందని ఇరిగేషన్ అధికారుల సమాచారం నంద్యాల జిల్లాలోని శ్రీశైలం రిజర్వాయర్ పూర్తి నీటిమట్టం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 103 టీఎంసీలు ఉంది ఎగువ ప్రాంతాల నుంచి మరింత వరద నీరు వచ్చి చేరితే అనుకున్న నీటిమట్టం శ్రీశైలం రిజర్వాయర్ కు చేరుతుందని ఇరిగేషన్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం నీటిమట్టం స్పిల్ వే లెవెల్ వరకు చేరుకుంది కర్నూలు జిల్లాలోని సుంకేసుల రిజర్వాయర్ ప్రస్తుతం1.07 టీఎంసీల నీరు ఉంది పూర్తి స్థాయి నీటిమట్టం 1.20 టీఎంసీ ఇక్కడి నుంచి కెసికాలువకు సాగునీరు అందుతుంది ఈ రిజర్వాయర్‌కు కర్ణాటకలోని తుంగభద్ర రిజర్వాయర్ నుండి వరద నీరు1329 క్యూసెక్కులుఇన్ ఫ్లో వచ్చి చేరుతోంది అవుట్ ఫ్లో 1253 క్యూసెక్కులు ఉంది తుంగభద్ర నుంచి సుంకేసుల రిజర్వాయర్‌కు 33 టీఎంసీల నీటి వాటా కెసి కెనాల్‌కు ఉంది. జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి చాపాడు, ప్రధానకెసి కాలువ పరిధిలో ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం కడప నియోజకవర్గాలు ఉన్నాయి ఈ రెండుకెసి కాలువల పరిధిలో 81232 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందుతుంది ...మిగతా 2పేజీలో


**తాగునీటి కోసం ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు**

వార్త 5వ పేజీలో

**నకిలీ లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి** 4లో

**పోలవరం-బనకచర్ల రాష్ట్రానికి గుదిబండ** 5లో

## సాగునీటికి గంపెడాశతో కెసి రైతులు

(మొదటి పేజీ తరువాయి)



ఈ ప్రాంతంలో ప్రధానంగాకెసికాలువ ఆయకట్టు పరిధిలో వరి పంటను సాగు చేస్తారు గత కొన్ని ఏళ్లుగా వరి పంటతో పాటు పత్తి,జొన్న,పసుపు, మినుము,తదితర పంటలు సాగు అవుతూ వస్తున్నాయి అనుకున్న మేర శ్రీశైలం రిజర్వాయర్ కు వరద నీరు వచ్చి చేరితే సాగునీటి విడుదలకు మార్గం సుగమం అవుతుంది అనుకున్న సమయానికి కాలువలకు సాగునీటి విడుదల చేస్తే ఆగస్టు నెలలో వరి నారుమడులు వేసుకొని సెప్టెంబర్ 15లోగా వరి నాట్లు వేస్తారు ఈ ప్రాంతమంతా కెసి కాలువల పరిధిలో రైతులు ప్రధానంగా వర్షాలు కన్నా సాగునీటిపైన పంటలు సాగు చేస్తున్నారు కుందూనది పరివాహక ప్రాంతంలో బోర్ల కింద కెసి కెనాల్ ఆయకట్టు కన్నా ముందుగా వరి నారుమడులు వేసుకుని వరి నాట్లు వేస్తారు ఏదేమైన పైతట్టు ప్రాంతం నుంచి వస్తున్న వరద నీరు వల్ల అనుకున్న సమయానికికెసి కాలువలకు సాగునీరు విడుదలవుతుందనే ఆశాభావంతోకెసి రైతులు ఉన్నారు

## ఏపీ పీజీ ఈసెట్ ఫలితాలు విడుదల

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఏపీ: పీజీఈసెట్ (పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్)-2025 ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంజినీరింగ్ (ఎంటెక్ ), ఫార్మా (ఎం ఫార్మా)కోర్సుల్లో అడ్మిషన్ల కోసం జూన్ 6న ఈ పరీక్ష నిర్వహించారు. 13 సబ్జెక్టుల్లో 93.55 శాతం ఉత్తీర్ణత నమోదైందని లోకేశ్ తెలిపారు. 14,231 మంది రిజిస్టర్ చేసుకుంటే 11,244 మంది క్వాలిఫై అయ్యారని పేర్కొన్నారు.

# పాతవాటికే.. పచ్చజండా!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని 557 గ్రామపంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమం కింద 1230 పనులను ప్రతిపాదించారు. వీటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం రూ.117.30 కోట్లను మంజూరు చేసింది. ఉపాధిహామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో ఈ పనులు చేపట్టారు. ప్రారంభంలో పనులు జోరు గా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఈ పను లకు ఉపాధి హామీ నిధులు (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) మంజూరైనప్పటికీ, పనుల ను పర్యవేక్షించి, సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యత మాత్రం పంచాయ తీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులకే ప్రభుత్వం అప్పగించింది. గతంలో వేజ్ కాంపా నెంట్ నిధులతో పాఠశాలల ప్రహరీ గోడలు, శ్మశానాల నిర్మాణాలు, అదే విధం గా గ్రామస్థాయిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టారు. అయితే కూటమి ప్రభుత్వం ముందుగా గ్రామాలలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో రహదా రులు, సిమెంట్ కాలువలు, మిని గోకులాల పనులు చేపట్ట దానికి సిద్ధపడింది. అయితే సంక్రాంతిలోగా పనులు చేయాలని ముందుగా నిర్ణయించి నప్పటికీ, అప్పటికి కనీసం 25 శాతం పనులు కూడా పూర్తికాలేదు. దీంతో ప్రభుత్వం ఈ పల్లెపండుగ పనులు మార్చిలోగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ 80 శాతం పనులు కూడా పూర్తికానట్లుగా తెలుస్తోంది. కడప జిల్లాలో ప్రతిపాదించిన 1230 పనుల్లో నేటి వరకు 979 పనులు పూర్త యినట్లు తెలుస్తోంది. రూ.78.01 కోట్లు ఖర్చు చేసినట్లు సమా చారం. ఇందులో రూ.77.43 కోట్లతో 1115 సిమెంట్‌రోడ్లు ప్రతిపాదించగా అందులో 84.57 శాతంతో 943 పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. రూ.61.24 కోట్లు ఖర్చు చేశారు. 172 పనులు పురోగతిలో ఉన్నట్లు తెలుస్తోం ది. అదేవిధంగా రూ.28.45 కోట్లతో 27 తారురోడ్ల నిర్మాణం ప్రతిపాదించగా అందులో కేవలం 25.93 శాతం మేర 7 పనులు మాత్రమే పూర్తయినట్లు అధికారిక లెక్కల ప్రకా రం తెలుస్తోంది. రూ.12.91 కోట్లు ఖర్చు చేశారు. 20 పనులు పురోగతిలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా రూ.8.02 కోట్లతో 39 మెటల్‌రోడ్లు ప్రతిపాదించగా అందులో 48.72 శాతంతో 19 పను లు పూర్తయి నట్లు తెలుస్తోంది. రూ.3.21 కోట్లు ఖర్చు చేశారు. మరో 20 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.3.40 కోట్లతో 49 పనులు చేపట్టగా అందులో కేవలం 10 పనులు మాత్రమే పూర్తయ్యాయి. రూ.65 లక్షలు ఖర్చుచేసినట్లు అధికారుల నివేదికల ఆధారంగా తెలుస్తోంది. ఇలా రూ.78.01 కోట్లు ఖర్చు చేసి 979 పనులు పూర్తి చేయగా 251 పనులు పురోగతిలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే దీనికి కారణం బిల్లుల చెల్లింపు సకాలంలో జరగకపోవడమేనని స్పష్టంగా తెలుస్తోంది.



**మిగిలిన పనుల్లోనూ పురోగతి అంతంతే..**

కాగా పంచాయితీ రాజ్ శాఖ(పీఆర్) కింద చేపట్టిన వివిధ పనుల్లోనూ పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇపీసీ పనులకింద రూ.53.18 కోట్లతో 352 పనులు చేపట్టగా నేటికి రూ.64.90 కోట్లు ఖర్చుచేసి 141 పనులు పూర్తి చేశారు. 105 పనులు పురోగతిలో ఉండగా 106 ఇంకా ప్రారంభమే కాలేదని అధికారుల నివేదిక ఆధారంగా తెలుస్తోంది. పిఎంజీఎస్‌వై-3 (2023-24) కింద 28 రోడ్లు, 9 బ్రిడ్జిలు కలిపి 37 పనులు రూ.192.13 కోట్లతో ప్రతిపా దించి ప్రారంభించగా కేవలం 8 పనులు పూర్తయినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు రూ.35.47 కోట్లు ఖర్చు చేశారు. 20 పనులు పురోగతిలో ఉండగా 9 పనులు ప్రారంభమే కాలేదని తెలుస్తోంది.

**పాతవాటికి పచ్చజెండా!..**

2018, 2019లో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల పథకానికి అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 350 పనులు చేపట్టాలని నిర్ణయించింది. తారు, సీసీ రోడ్లు 723.87 కి.మీ వేయడానికి రూ.525.70 కోట్లు కావాలని అధికారులు అంచనా వేశారు. ఏపీఆర్ఆర్ పథకంలో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నుంచి 70 శాతం రుణం తీసుకొని, మరో 30 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులిచ్చేలా రూపకల్పన చేశారు. 2021, 2022 లోపు పూర్తి చేయాల్సి ఉంది. అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 25 శాతంలోపు ప్రగతిలో ఉన్న వాటిని నిలిపేశారు. దీంతో రూ.224.06 కోట్ల విలువైన 108 పనులు వివిధ దశల్లో ఆగిపోయాయి. కొన్నిపనులు ప్రారంభం కాలేదు. కాగా తాజాగా కూటమి ప్రభుత్వం అప్పట్లో ఆగిపోయిన పనులు పూర్తిచేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వీటి గడువును 2028 ఫిబ్రవరి 2 వరకు గడువు పొడిగిస్తూ అనుమతిచ్చింది. దీంతో వీటి నిర్మాణంపై అధికారులు దృష్టి సారించారు.

# మైదుకూరుకు రాష్ట్రస్థాయి గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారిస్తే.. నిధులు అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ప్రజా అవసరాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి పనులను చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారో .. నియోజకవర్గ స్థాయిలో కూడా.. సక్ర మంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. ప్రభుత్వంలో భాగస్వాములైన అధికారులు అర్హులైన వారందరికీ సంక్షేమ కార్య క్రమాలను అమలు చేసే దిశగా కృషి చేయాలన్నారు. పాడిపంటలు, పశుసం పద, మార్కెటింగ్ రంగాలను మరింత పటిష్టం చేసి.. మైదుకూరుకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని.. అందుకోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కార్యదీక్షతో కృషి చేయాలన్నారు. దాదాపు 5 వేల స్వయం సహాయక సంఘాలు ఒక పాలిచ్చే గేదెను పోషిస్తే.. ఒక ఎకరా భూమి వ్యవసాయ సాగుతో సమానమన్నారు. ప్రతి రోజు ఆదాయాన్నిచ్చే పశుపోషణ తో చక్కటి ఉపాధిని, ఆర్థిక పరిపుష్టిని పొందవచ్చన్నారు. ఔత్సాహిక పశు రైతు లను ప్రోత్సహిస్తూ ఎన్ఎల్ఎం పథకం ద్వారా చిన్నకారు నుండి పెద్దకారు రైతుల వరకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంద న్నారు. పాడి పశువులతో పాటు గొర్రెలు, మేకలు వంటి జీవాల పెంపకాన్ని ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న జీవాల పెంపకాన్ని ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. అలాగే.. పశు వులు, జీవాల పెంపకంలో ప్రభుత్వం ప్రత్యేక పశు ఆరోగ్య సంరక్షణ కార్యక్ర మాలను చేపట్టడం జరుగుతోందన్నారు.

**నియోజకవర్గానికి 92 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా...**

ఈ ప్రాంతంలో వరి ప్రధాన పంటగా సాగు చేయడం జరుగుతుందన్నారు. రైతు సేవాకేంద్రాల ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి నియోజకవర్గానికి 92 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా.. ప్రస్తుతం 20 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను సంబంధిత ఆర్.ఎస్.కె. లలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని.. రానున్న రోజుల్లో పురుగుల మందులు కూడా అందించేలా అందించేలా చర్యలు చేపడుతామన్నారు. సీడ్ ప్రొడక్షన్ కు సంబంధించి.. రిజిస్ట్రేషన్ లేకుండా నోటి మాటతో స్టాకు తీసుకోవడం వల్ల పంట రాకుండా నష్టపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతాంగానికి పూర్తి స్థాయి భద్రత కల్పించేలా.. రిజిస్ట్రేషన్ పొం దిన విత్తన ఉత్పత్తి దారులు నుండే విత్తనాలను, ఎరువులను కొనుగోలు చేయా లన్నారు. ఈ విషయంలో రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించా లన్నారు. ఈ ఏడాది పంట దిగుబడులను పెంచడానికి సూక్ష్మ పోషకాలను సబ్సిడీతో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రైతు లు ఈ విషయాన్ని గుర్తించుకుని ఎరువుల వాడకాన్ని వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలన్నారు. వరి సాగును పెంచడానికి, జింక్ సల్ఫేటు వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. రాయలసీమలో ప్రధానంగా మన జిల్లాలో అధిక ఉత్పత్తులను అందివ్వగలుగుతున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక ఆటుపోట్లు లేకుండా లాభదాయకమైన సాగును ఉద్యాన పంటల ద్వారా చేయవచ్చన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాంగా 90శాతం సబ్సిడీతో మైక్రో న్యూట్రియంట్స్ ను అందివ్వనుందన్నారు. పండ్ల తోటలను సంబంధించి ఎంత నుండి రైతులు ముందుకు వచ్చిన 90శాతం సబ్సిడీతో మొక్కలను, సూక్ష్మ సేద్యం కోసం పరికరాలను అందించడం జరుగుతోందన్నారు. ఉద్యాన పంటల సాగుకు 100 శాతం మైక్రో ఇరిగేషన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతో దన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రూ. 15 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. అందులో రూ. 11 వేల కోట్ల ఆదాయం కేవలం ఒక్క ఉద్యాన పంటల ద్వారానే అందుతుండడం గర్వించదగ్గ, శుభదాయకమైన అంశం అన్నారు. వ్యవసాయ రంగంలో ఉద్యాన సాగు.. అత్యంత లాభసాటిగా సాగుతోందన్నారు. నియోజకవర్గ రైతులు అలచనా విధానాన్ని మార్చుకుని.. ఉద్యాన సాగుతో సుస్థిర సాగుబడికి పెంపొందించాలన్నారు. నియోజకవర్గంలో వేలాది ఎకరాల్లో పసుపు, పువ్వులు, ఉల్లి మొదలైన ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలెప్మెంట్ హార్టికల్చర్ ప్రోగ్రాం క్రింద అనేక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన జరుగుతోందన్నారు. అలాగే నియోజ కవర్గ పరిధిలో దాదాపు నాలుగు వందల కిలో మీటర్ల మేరా అన్ని రకాల రోడ్లు విస్తరించి ఉన్నాయన్నారు. అంతేకాకుండా ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల పరిధిలో వందల కోట్ల వ్యయంతో వివిధ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బి.మఠం మండల కేంద్రానికి సమీపంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, వసతులతో సువిశాల ప్రాంగణంలో రూపు దిద్దుకున్న డా. బి.ఆర్. అంబేద్కర్ మహా గురుకులం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించనుంద న్నారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులకు విద్యా వసతులు కల్పించగల సామర్థ్యం ఉన్న ఈ బాలుర మహా గురుకులంలో. ఈ విద్యా సంవత్సరానికి గాను 460 మంది విద్యార్థు లతో అడ్మిషన్లకు అవకాశాలు ఉన్నాయని.. నియో జకవర్గ విద్యార్థులు అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవాల న్నారు. జిల్లాలోని ఇతర పాఠ శాలల్లో చదువుతూ.. నాణ్య మైన విద్యతో పాటు వసతి సదుపాయాలు కూడా కావా లని కోరుకునే అన్ని కేటగిరీలకు చెందిన పేద విద్యార్థు లకు అడ్మిషన్ సదు పాయం కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన పేద విద్యార్థులకు మహా గురుకులంలో అడ్మిషన్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు.



**మైదుకూరును అన్ని విధాలుగా అభివృద్ధి...**

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. వ్యవసాయ, ఉద్యాన పం టలకు పేరెన్నికగన్న మైదుకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్, సంబందిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకారం ప్రశంస నీయమన్నారు. ముఖ్యంగా కేసి కెనాల్ ద్వారా నంద్యాల జిల్లా అలగనూరు వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే.. నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయని.. అందుకు అవసరమైన దాదాపు రూ.36 కోట్ల ప్రతి పాదిత నిధులను ప్రభుత్వం ద్వారా విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరా రు. అలాగే తెలుగు గంగా కాలువ డిస్ట్రిబ్యూటరీ కెనల్స్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేసి కెనాల్ పరిధిలో 90 మంది లష్కర్లు పని చేయాల్సి ఉండగా ప్రస్తుతం 20 మంది కుడా లేరని.. కొంతమందిని అయినా నియమిం చాలని కోరారు. రానున్న రోజుల్లో మైదుకూరు నియోజ కవర్గాన్ని మరింత అభి వృద్ధి పథంలోకి తీసుకువస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ రోజు.. నియో జకవర్గంలో కేసి కెనాల్ ద్వారా పూర్తిస్థాయిలో చివరి ఆయకట్టు వరకు నీరు అందివ్వడంతో వ్యవసాయ సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు. ఈ సమావేశం లో కడప, జమ్మలమడుగు, మైదుకూరు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్ నియోజకవర్గ ప్రత్యేక అధి కారి, పశుసంవర్ధక శాఖ జిలాల్ అధికారి డా. శారద, జెడ్పి సీఈవో ఓబు లమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, ఎస్టేసీలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వంగడాలు సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చు

### ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** నేలకు అనువైన నూతన వరి వంగడాలు సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య అన్నారు. మండలంలోని కొక్కరాయిపల్లి, చెన్నూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ అంకయ్య పాల్గొని రైతులకు మాట్లాడుతూ వరి పంటలోని నాణ్యమైన వరి రకాలు వాటి యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగింది. అలాగే అర్‌జిఎల్ 7038, అర్ జి ఎల్ 7034 వరి మినీ కిట్స్ రైతులకు పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ అధికారిని కే. శ్రీదేవి మాట్లాడుతూ వీబీన్ 7 రకాలు మినుము, సి ఎస్ వి 41 రకాలు  జొన్న మినీ కిట్లు ఈ ఖరీఫ్ సీజన్లో సరఫరా చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఎం. సుధీర్ కుమార్ (ఏఈఓ), విఏఏలు డి. చరణ్ కుమార్, కె. రెడ్డి, నాగేశ్వరి, సలోమి, లక్ష్మి ఎంపీఈ ఓ ఆయా గ్రామ రైతులు పాల్గోనారు.

# పట్టణంలో పారిశుద్ధ సమస్యను పరిష్కరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో పారిశుద్ధ సమస్యను  పరిష్కరించాలని టిడిపి కౌన్సిలర్లు జిలాన్, మహమ్మద్ గౌస్, నాయకులు చింతకుంట కుతుబుద్దీన్, పోసా భాస్కర్ కోరారు. బుధవారం వారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో వారు కమిషనర్ రవిచంద్రారెడ్డిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మున్సిపాలిటీ పరిధిలోని 14, 22, 33, 34, వార్డులలో దోమలు నివారణకు కాలువలో ఆయిల్ బాల్స్ లు, స్ప్రేయింగ్, వార్డులలో దోమ నివారణకు ఫాగింగ్ ఏర్పాటు చేయాలని, శానిటేషన్, పందులు, కుక్కల, సమస్యలను పరిష్కరించాలని, పట్టణంలో గ్యాంగ్ వర్క్ లు ఏర్పాటు చేసి పారిశుద్ధ సమస్యను  పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# దొరసాని పల్లెలో వర్షాల కారణంగా పుష్కలంగా నీరు

### టిడిపి నాయకులు మాడం సుధాకర్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** దొరసాని పల్లెలో వర్షాల కారణంగా పుష్కలంగా బోర్ల లో నీరు సమృద్ధిగా వచ్చే అవకాశం ఉందని  దొరసానిపల్లె టిడిపి నాయకులు మాడెం సుధాకర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని దొరసాని పల్లె జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొన్ని లక్షలతో చేపట్టిన మినీ తిమ్మయ్య కాలనీ ఫీడర్ కెనాల్ పథకం పనులు ఏ మేరకు జరిగాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు ఎక్కువ పడే అవకాశాలు ఉన్నాయని నీటి నిల్వ కాలువ వలన దొరసానిపల్లె పంట పొలాల కు ప్రజలకు నీటి శాతం  పెరుగుతాయన్నారు. దొరసానిపల్లె రైతులకు బోర్లులో పుష్కలంగా నీరు సమకూరుతుందన్నారు. దొరసానిపల్లె ప్రాంతంలో మొక్కల ప్లాంటేషన్ పనులకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దొరసానిపల్లె నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఐక్యుఏసి  ఆధ్వర్యంలో ట్రైనింగ్ ప్రోగ్రాం



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈరోజు ఐ క్యూఏసి తరఫున ఒక్కరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించింది దాని అంశం పోస్టింగ్ అడాప్టబిలిటీ ఇన్ ద ట్వంటీ ఫస్ట్ సెంచరీ టీచింగ్ ప్రొఫెషన్ ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. సలీం భాషా మాట్లాడుతూ ఆధునిక బోధనా పద్ధతులు అలవాటు చేసుకోవడం అలవర్చుకోవటం ఈ తరం అధ్యాపకులకు చాలా అనివార్యం అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం కి శ్రీ జి ఎల్ ఎన్ ప్రసాద్ లెక్చరర్ ఇన్ జువాలజీ గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపూర్ రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు అడాప్టబిలిటీ ఎంత అవసరం అన్నది ఎంతో సవివరంగా అందరికీ అర్థమయ్యే విధంగా కేస్ స్టడీస్ ఆధారంగా వివరించారు ఈ సందర్భంగా కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ సివి కృష్ణవేణి మాట్లాడుతూ కంప్యూటర్ యుగం నుంచి ఆర్టిఫిషియల్ యుగంలోకి వచ్చాము ఐటిటి సైబర్ సెక్యూరిటీ సరికొత్త బోధనా విధానాలు ఉపయోగించి విద్యార్థులకు బోధించాలి. ఈ ట్రైనింగ్‌కి బోధన సిబ్బంది అందరూ హాజరయ్యారు. ట్రైనింగ్ అనంతరం రిసోర్స్ పర్సన్ ని కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.

# డీకేటి, చుక్కల భూములు, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపచేయాలి..!

### అఖిలభారత రెడ్డి సంఘంరాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ పథకాన్ని డీకేటీ, చుక్కల భూములు, కౌలు రైతులకు వర్తింప చేయాలని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏబీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం  సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేస్తామని హామీ ఇచ్చారని, అయితే పథకం వల్ల సన్న, చిన్న కారు  రైతులైన డీకేటీ పట్టాదారులకు, అలాగే చుక్కల భూములు ఉన్నవారికి, పథకం వర్తించదని చెప్పడం అత్యంత బాధాకరమన్నారు. వాస్తవంగా డీకేటీ పట్టాదారు రైతులు,  బడుగు బలహీన వర్గాలవారు, అగ్రవర్ణాలలో పేద రైతుల చేతుల్లోనే డీకేటి భూములు ఉన్నాయని, వారికే ఈ పథకం వర్తించదంటే ఈ ప్రభుత్వం సన్న, చిన్న కారు ,రైతుల పట్ల చూపుతున్న ప్రేమ ఏమాత్రం ఉందో అర్థం అవుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, పేదవారిని దృష్టిలో పెట్టుకొని  అన్నదాత సుఖీభవ పథకాన్ని డీకేటి పట్టాదారులకు, చుక్కల భూములు ఉన్నవారికి, కౌలు రైతులకు వర్తింపజేయాలని ఆయన కోరారు.

# బ్రాహ్మణులకు ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో  అమృత కలశంలి పేరిట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, ఆర్యవైస్యులు మొత్తం ఐదు కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజు దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందల ఆర్యవైశ్య సంఘం ,డిస్ట్రిక్ట్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ మేడం దినేష్ కుమార్, రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, జోన్ చైర్ పర్సన్ సగళా మహేంద్ర బాబు, వాసవి క్లబ్ మాజీ  అధ్యక్షులు పబ్బతి దక్షిణామూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు రొట్టెల వినోద్ కుమార్, సెక్రటరీ మిట్ట మహేశ్వర్ గుప్తా, ట్రెజరర్ మెంటా హరికిషన్, మరియు వాసవి క్లబ్ సభ్యులు  తంజులు రామయ్య ,ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్వీడిసి ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులకు సిపిఆర్ విధానం గురించి అవగాహన కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెూలిస్టిక్ హాస్పిటల్ కార్డియాస్ స్పెషలిస్ట్ డాక్టర్ రాజశేఖర వర్మ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ చికిత్స గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం రోజు మనం చూస్తున్న జీవన శైలిలో ఎంతోమంది మన కళ్ళముందే కింద పడిపోవడం జరుగుతుంది, డాక్టర్ దగ్గరికి తీసుకుపోయేలోపు లేదా అంబులెన్స్ వచ్చే లోపు సిపిఆర్ విధానాన్ని అమలు పరచడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారం అవుతామని అది చేసే పద్ధతిని వీడియో రూపంలోనూ, ప్రాక్టికల్‌గా కూడా విద్యార్థిని విద్యార్థులకు చూపించారు. ఇందులో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థులు ప్రాక్టికల్గా సిపిఆర్ చేసే విధానాన్ని చూసి, ప్రాక్టీస్ చేయడం డాక్టర్ తో సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరినారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు రోజు జరుగుతున్న మార్పులను బట్టి కొత్త కొత్త విషయాలను తెలియజేయడంలో తమ కళాశాల ఎప్పుడూ ముందే ఉంటుందని అందులో భాగంగా సిపిఆర్  పద్ధతిపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ మాట్లాడుతూ రోజువారి సోషల్ మీడియాలో ఎంతోమంది భోజనం చేస్తూ, డాన్స్ చేస్తూ వారి యొక్క వృత్తి చేస్తూ కింద పడిపోవడం వారి యొక్క ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని, దానికి సంబంధించి చిట్కాలు ఎలా తీసుకోవాలి ఎలా సాధన చేయాలనే దాని గురించి డాక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, మౌనయ్య, దావీద్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా భస్మార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా ఆలయ ఈ.ఓ మరియు సహాయ కమీషనరు జే. వెంకట సుబ్బయ్య, అర్చక స్వాముల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రదోషకాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితంగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తాదులు స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బద్రిపల్లి నరవాడ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**చాపాడు, మేజర్‌న్యూస్:** బద్రిపల్లి నరవాడ గ్రామాలల్లో బుధవారం వ్యవసాయ అధికారి దేవి పద్మాలత ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టే ఎరువులు, టార్పాలిన్ పట్టలు, స్ప్రేయర్లు, ఎరువులు గురించి అడగడం జరిగిందని. వాటిని పై అధికారులకు తెలియచేస్తామని అలాగే ప్రభుత్వ పథకాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. కృష్ణమూర్తి వరిలో పాటించవలసిన మెళుకువలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నకిలీ లోన్ యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి

**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్:** కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు అధ్యక్షతన ఆంధ్ర బెటాలియన్ ఎన్ సీసీ–కడప కల్నల్ ఎన్.వి.మోనిస్ సహకారంతో సైబర్ క్రైమ్, సోషల్ మీడియా అవగాహన, నివారణలో భాగంగా బుదవారం అవగాహన సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రపంచ మొత్తం సైబర్ క్రైమ్ రూపంలోనే ఎక్కువ మోసాలు జరుగుతున్నవి. ఎక్కువగా మహిళలను టార్గెట్ చేసి మోసాలు చేస్తున్నారు. సైబర్ మోసాలు వల్ల మోసపోయిన బాధితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా మదనపడుతూ, మానసికంగా నలిగిపోతూ, ఆత్మహత్యా ప్రయత్నము కూడా చేస్తున్నారన్నారు. ఈ కేవైసీ, ఆధార్ అప్డేట్, బ్యాంకు నుండి కాల్ చేస్తున్నామని చెప్పి కాల్ చేసే అపరిచితులకు దయచేసి ఓటీపీని చెప్పకూడదు. బ్యాంకు వారు ఎప్పుడు కూడా అటువంటి కాల్స్, మెసేజెస్ చేయరన్నారు. ఇలాంటి సమయంలో ఇంకిత జ్ఞానం తో అలోచించి నివారించాలన్నారు. సైబర్ క్రైమ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంకు అధికారులను, టెలికాం ఆపరేటర్ అధికారులను ఆహ్వానించి వారిని కూడా భాగస్వాములను చేస్తున్నామన్నారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ బ్యాక్ డోర్ ద్వారా ఉద్యోగం అంటూ నకిలీ వెబ్ సైట్లు లేదా మరే ఇతర వెబ్ సైట్ అంటూ వచ్చే ఫోన్ కాల్స్, ఇమెయిల్స్ కు రిప్లై ఇవ్వరాదు. అందమైన అమ్మాయిల/అబ్బాయిల ఫోటో ఫేస్ బుక్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫారం లో పరిచయమయిన వారు చేసే వీడియో కాల్‌ను నమ్మవద్దన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తర్ఫీదు చేసినప్పుడే సైబర్ నేరాలను నివారించగలుగుతామన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా



స్వయంగా cybercrime.gov.in వెబ్ సైట్‌లో వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ వారు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేస్తున్నారని అన్నారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ నేటి తరం చిన్న పిల్లల నుండి పెద్దల వరకు సైబర్ నేరాలపై సరైన అవగాహన లోపం కారణంగా సులభంగా సైబర్ నేరగాళ్ల చేత మోసపోతున్నారని, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై ఇప్పటికే కడప జిల్లా వ్యాప్తంగా సుమారు 20 అవగాహన సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈజీ మనీ కి అలవాటు పడిన కొంత మంది సైబర్ నిపుణులు ఈ సైబర్ నేరాలను చేస్తూ అమాయక ప్రజలను దోపిడీ చేస్తున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తన వంతు ప్రేరణగా కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వి.నాగరాజు, మరియు సిబ్బంది ఖాదర్ బాష, తాజుద్దీన్, సుబ్బరాయుడు, ఎన్ సీ సీ కల్నల్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వీఆర్‌ఏలు కలెక్టరేట్ వద్ద ధర్నా



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షులు పూజారి నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామ సేవకుల సమస్యలు పట్టించుకోలేదని ఆయన చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన గ్రామ సేవకుల పట్ల పట్టీ పట్టనట్లు ఈ ప్రభుత్వం వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. క్రింది స్థాయిలో చాలీచాలని జీవితాలతో ఆర్థిక ఇబ్బందులతో గ్రామ సేవకులు విధులు నిర్వహిస్తున్నారని, కనీస వేతనం రూ, 26000 ఇవ్వాలని, అర్హులైన వీఆర్‌ఏలకు పదోన్నతులు కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. గ్రామ సేవకులు ఐక్యతతో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కలెక్టరేట్లో జెసిపి వినతి పత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి, గౌరవాధ్యక్షుడు మనోహర్, జిల్లా లోని గ్రామ సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అప్పాయపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వరి, మినుము పంటలపై రైతులకు అవగాహన

### మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం మండలం అప్పాయపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి నిర్వహించారు.రైతులకు ఖరీఫ్ సీజన్లో సాగు చేసే పంటలైన వరి,మినుము, కంది పంటలసాగును గూర్చి తెలియజేశారు. విచక్షణ రహితంగా వాడే రసాయన ఎరువులు ముఖ్యంగా భాస్వరం ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల వివిధ రకాల సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తున్నాయని తెలియజేశారు. రైతులు పంటపై లోప లక్షణాలు గమనించినప్పుడు మాత్రమే సూక్ష్మ పోషకాల సవరణ చేపడుతున్నారు. మొక్క సరైన పెరుగుదల, అభివృద్ధి, ఉత్పత్తి కొరకు మొక్కకు అవసరమైన అన్ని పోషకాలు సమతుల్యంగా అందించాలని తెలియజేశారు. భాస్వరం ఎరువులు జింక్ సల్ఫేట్ తో కలిపి భూమిలో వేయకూడదని తెలిపారు.జింకు మరియు భాస్వరం ఎరువుల వినియోగం మధ్య మూడు రోజుల వ్యవధిని పాటించాలి. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని భూసార పరీక్షల ద్వారా సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే వినియోగించాలని రైతులకు తెలియజేశారు. వరి లో ప్రతి మూడు సీజన్లోకి ఒకసారి ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ ను ఆఖరి దిక్కులో వేసుకోవడం వలన జింకు లోపాన్ని సవరించుకోవచ్చు. కాండం తొలుచు పురుగు నివారణకు వరి నారు కొనలు తుంచి నాటుకోవాలని, వరి నాటు వేయనప్పుడు ప్రతి రెండు మీటర్ల కి 30 సెంటీమీటర్ల వెడల్పు గల కాలిబాటలు తీయాలని దీని ద్వారా మొక్కలకు గాలి వెలుతురు బాగా అంది, దోమపోటును నివారించవచ్చని, తెలిపారు. పొలం గట్లపై కలుపు లేకుండా శుభ్రపరచుకోవడం వలన పాము పొడ తెగులు వ్యాప్తి



తగ్గుతుందని తెలియజేశారు. పొలం గట్లపై బంతి చామంతి అలసంద నువ్వు మొదలైన మొక్కలను నాటినట్లయితే మిత్ర పురుగుల అభివృద్ధి పెరుగుతుందని దీని ద్వారా క్రిమిసంహారక మందుల వినియోగం తగ్గించవచ్చని తెలియజేశారు. పచ్చి రొట్టె ఎరువులు లేదా ప్రీ మాన్సూన్ డ్రై సీడ్స్ సాగును, జీవన ఎరువుల వాడకము మరియు జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడీ సూడోమోనాస్ వాడకాన్ని రైతులు ప్రోత్సహించాలని తెలియజేశారు.అన్నదాత సుఖీభవ స్టేటస్ ను కొంతమంది రైతులు వచ్చి పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది లత, స్వరూప, గ్రామ వ్యవసాయ సహాయకురాలు ఇందిర, మరియు రైతులు పాల్గొన్నారు.

## లింగాల మండలానికి గర్వకారణంగా ముగ్గురు విద్యార్థులకు త్రిపుల్ ఐటీ సీట్లు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ముగ్గురు విద్యార్థులు త్రిపుల్ ఐటీల్లో ప్రవేశం పొందారు. వెలిదండ్ల జడ్పీహెచ్ఎస్‌కు చెందిన అరుణ్ కుమార్ రెడ్డి 585 మార్కులతో ఇడుపులపాయ త్రిపుల్ ఐటీలో, పార్నపల్లిలోని ఎన్. సిరి 575 మార్కులతో శ్రీకాకుళం త్రిపుల్ ఐటీలో, పెద్దకుడాలకి చెందిన సుందరేశ్వర్‌కు కూడా అదే త్రిపుల్ ఐటీలో సీటు లభించింది. ఇది మన మండలానికి ఎంతో గర్వకారణం అని అందులోఉపాధ్యాయుల కృషికి, మరియు విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని ఎంఈవో బలరామకృష్ణ తెలిపారు.

# సేంద్రియ ఎరువులే పంటలకు మేలు

### కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి – గోటూరులో పొలం పిలుస్తోంది..

**వల్లూరు, మేజర్‌న్యూస్ :** పంట సాగుకు రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని కమలాపురం ఏడిఏ నరసింహారెడ్డి రైతులకు సూచించారు, బుధవారం మండల పరిధిలోని గోటూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రైతులతో పాటు జిల్లా ఏపీ సి ఎన్ ఎఫ్ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ అగ్రికల్చరల్ ఆఫీసర్ టెక్నికల్ నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసే పంటలకు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలన్నారు, దానివల్ల ప్రయోజనాలను వివరించారు, ప్రతి రైతు నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు, వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించారు, డిపిఎం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి రైతు జీవామృతం ఘన జీవామృతం ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు, మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంటలు సాగు చేసే రైతులు పంట నమోదు చేయించుకోవాలన్నారు మినుము పంట లో రైతులు రసం పీల్చే పురుగులు ఉధృతి లేకుండా పంటను కాపాడుకోవాలని అన్నారు లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8చొప్పున ఏర్పాటు చేసుకోవాలని పసుపు రంగు జిగురుఅట్టలనుఅమర్చుకోవాలన్నారు అలాగే



పక్షిస్థావురాలు పంటకు ఒక అడుగు ఎత్తులో అమర్చుకుంటే పక్షులు వాటి పైన చేరి పురుగు ఉధృతిని అరికడుతాయని తెలిపారు మినుము పంట సాగు చేసే రైతులకు త్వరలో మినుము విత్తనాల మినీ కీట్లను అందిస్తామన్నారు ప్రతి రైతు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలను అవగాహన పొంది సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇంద్రజ రైతులు పాల్గొన్నారు..

## వ్యాక్సినేషన్ పై వైద్య విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** వైద్య విద్యార్థులు వ్యాక్సినేషన్ పై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ మెలుకువతో వ్యాక్సిన్ అందించాలని రూరల్ హెల్త్ ట్రైనింగ్ మెడికల్ అధికారి డాక్టర్ జె సాయి చందన, డాక్టర్ కె విజయ్ కుమార్ లు తెలిపారు. బుధవారం వారు చెన్నూరు కొత్త గాంధీనగర్ లోని ఆరోగ్య ఉప కేంద్రంలో, బాలింతలను, గర్భవతులను పరీక్షించడం తో పాటు చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా కడప రిమ్స్ నందు చదువుతున్న వైద్య విద్యార్థులు ట్రైనింగ్( హౌస్ సర్జన్) అవగాహన, శిక్షణ లో భాగంగా చెన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నుండి సచివాలయం-3 పరిధిలోని చెన్నూరు కొత్త గాంధీ నగర్ లోని ఆరోగ్య ఉపకేంద్రంకు రావడం జరిగింది. కాగా వైద్య విద్యార్థులకు వైద్యులు ఏ ఏ జబ్బులకు ఏ ఏ వ్యాక్సినేషన్ ఉపయోగిస్తారు, వ్యాక్సిన్ అయినప్పటి నుండి, ఉపయోగించే వరకు, వ్యాక్సిన్ యొక్క అవసరం, దాని యొక్క ఉపయోగం వాడే విధానం దానిని ఏ విధంగా ఏ యే వాతావరణం లో భద్రపరచాలి వంటి విషయాలపై వైద్య విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అదేవిధంగా గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలకు ఏ విధంగా వ్యాక్సిన్ అందించాలో ఏఏ మోతాదులో అందించాలో ఆరోగ్య ఉప కేంద్రంలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది వెంకటమ్మ, లక్ష్మీదేవి, రెడ్డమ్మ, సూపర్వైజర్లు షణ్ముగం, మోహన్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అయ్యవారమ్మ, శాంతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్ల రాష్ట్రానికి గుదిబండ

## రాజధానికీ మరో 44 వేల ఎకరాలు అనవసరం

## గండికోట పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించడం దురదృష్టకరమని, ఏపి సిఎం చెబుతున్నట్లు గేమ్ ఛేంజర్ కాదని, తెలంగాణకు కాళేశ్వరం గుదిబండ అయినట్లు, ఆంధ్రప్రదశ్ కు ఈ ప్రాజెక్టు గుదిబండ అవుతుందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీ నీవా, వెలుగొండ తదితర నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు నిధుల కొరత వల్ల నత్తనడకన సాగుతున్నాయని, వీటికి నిధులు కేటాయించాలని త్వరితగతిన పూర్తి చేయాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే గండికోట రిజర్వాయర్ కింద 22 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, ఆ గ్రామాల ప్రజలు పునరావాస కాలనీల్లో నివాసం ఉంటున్నారన్నారు. అక్కడ రోడ్లు, డ్రైనేజీ, పాఠశాలలు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వీటి మీద శ్రద్ధ పెట్టాలని సూచించారు. రాజధాని కోసం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద 50 వేల ఎకరాలు ఉందని, ఇది చాలక ఇంకా 44 వేల ఎకరాల భూమిని సమీకరించాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదా.. లేక రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదా? అంటూ తులసిరెడ్డి ప్రశ్నించారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు అధిక దిగుబడులు



**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్** ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులుఅధిక దిగుబడులు లబ్ధి పొందవచ్చుఅని డాక్టర్ ఏ వీరయ్య తెలిపారు.కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండల పరిధిలోని బయవపల్లి గ్రామ%శీ%లో రెండు రోజులకు పకృతి వైద్యంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో భాగంగాభాగంగా రెండవ రోజు బుధవారంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏ వీరయ్య కార్యక్రమ సమన్వయకర్త కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు వారు మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి మరియు అదనపు ఆదాయం పొందవచ్చునని, ఆర్థిక, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునని, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. నాణ్యత పరమైన ఉత్పత్తులను పెంపొందించడం కోసం రైతులు ఎంతో కృషి చేయాలని సూచించారు. డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి శాస్త్రవేత్త పశువిజ్ఞానం వారు పశుగ్రాసాల పెంపకం గురించి, పోషక యాజమాన్యం గురించి, గొర్రెల మేకల పెంపకం గురించి, వ్యాధుల గురించి మరియు కోళ్లల్లో వ్యాక్సినేషన్ షెడ్యూల్ గురించి వివరించారు..డా.వి శిల్పకళ, శాస్త్రవేత్త (సస్యరక్షణ) మాట్లాడుతూ రైతులు కు ట్రైకోడెర్మా సూడోమోనాస్ వినియోగం, ప్రధాన పంటలలో కాషాయల ద్వార పురుగు తెగుళ్ళ యాజమాన్యం,జిగురు అట్టలు లింగాకర్షక బుట్టలు, దీపపు ఎరలు, పక్షి స్థావరాలు, కంచె పంటలు, ఎర పంటలు, జీవనీయంత్రణ పద్ధతుల ద్వారా సస్యరక్షణ, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారి అరుణ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను వారే నిర్ణయించి అమలు చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్బుసాహేబ్ పేటలోని ధన్ వంతరి ప్రకృతి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి అక్కడ రాధా కృష్ణతో ప్రకృతి వ్యవసాయం లో వారి విజయ గాథ తెలుసుకోవడం జరిగింది ఆయన వేసిన పొలాన్ని కరివేపాకు పొలాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయశాఖ అధికారులు పవన్ ఓబయ్యా ,50 మందికి పైగా రైతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తితో లక్షాధికారులు కావడమే ప్రభుత్వ లక్ష్యం

## మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ మేజర్ న్యూస్..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొంది లక్షాధి కారులను చేయడమే కూటమి ప్రభుత్వం అని ముఖ్య లక్ష్యామనిబద్వేల్ మునిసిపల్ కమీష నర్ నరసింహారెడ్డి తెలిపారు. అందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళలు తమ మేధాశక్తి నైపుణ్యముతో ఆదాయ వనరులు సమకూర్చుకునేందుకు విధంగా స్థానిక యస్.బి.వి.ఆర్ కళాశాల నందు మహిళలకు టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారికి కుట్టు శిక్షణా కార్యక్రమం ద్వారా ఆదాయము లబ్ధి పొందేలా శిక్షణ కార్యక్రమం చేపట్టారు. కుట్టు శిక్షణ ట్రైనింగ్ కేంద్రాన్ని బుధవారం తనఖీ చేశారు. మహిళలకు కుట్టు శిక్షణ ట్రైనింగ్ కేంద్రమునందుజరుగు అక్కడి సిబ్బంది మహిళలకు శిక్షణ కార్యక్రమం చేపట్టిన విధానం పై ఆయనసంతృప్తి వ్యక్తం చేశారు.బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో సుమారుగా 1500 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ కు ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారన్నారు. శిక్షణ కార్యక్రమంలో మొదట విడతగా 250 మందికి శిక్షణ వచ్చే నెల చివరకి పూర్తి అవుతుంది అన్నారు. టైలరింగ్ శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్న అనంతరం మహిళలకు ఉచిత మిష నల్లు టైలరింగ్ శిక్షణా కార్యక్రమంలో వచ్చిన మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కోసం కాకుండా టైలరింగ్ శిక్షణ పై అవగాహన ఇస్తున్న ఇబ్బంది చెప్పే విధానాన్ని శ్రద్ధతో నేర్చుకుంటున్నారన్నారు. రానున్న రోజులలో కోటవీధి లో గల బాలికల ఉన్నత పాఠశాల నందు బి సి కార్పొరేషన్ ఈడి ఆదేశాల మేరకు మరో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మరొకటి ప్రారంభించడంకోసం సన్నాహాలు చేస్తున్నా మన్నారు.ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలోని పలురికార్డ్స్ మరియు బయోమెట్రిక్ హాజరు వంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# తాగునీటి కోసం ఇక్కట్లు - పట్టించుకోని అధికారులు

## నీటి కొరకు పంట పొలాల బాట పట్టాల్సిందేనా!



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** బిందెడు నీటి కోసం మహిళలు, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. తాగునీటి కోసం ఎక్కడో దూరాన ఉన్న పంట పొలాల బాటపడుతున్నారు. దాహార్తి తీర్చండి సారో అని విన్నవించుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోరుమామిళ్ల మండలంలోని అక్కలరెడ్డి రెడ్డి పల్లె గ్రామంలో దాదాపు 3000 జనాభా కల్గి ఉన్న పల్లెకు గత నెల రోజులుగా తాగునీటి కోసం నానా తంటాలు పడుతున్నారు.బట్టలు ఉతుక్కోవడానికి, స్నానం చేయడానికి నీరు లేక ఓపక్క అవస్థలు పడుతుంటే మరోపక్క దాహం తీర్చు కోవడానికి బిందెడు నీళ్లు కూడా అందడం లేదని మహిళలు, యువతీ, యువకులు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజుల నుంచి మంచినీటి కష్టాలతో కన్నీరు కారుస్తున్న దయ తలిచే వారు లేరంటూ చెప్పలేనంత ఆవేదంతో విచారణ వ్యక్తం చేశారు. సకాలంలో అధికారులు స్పందించి నెల రోజుల నుంచి నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను తక్షణమే పరిష్కారం చేయాలంటూ మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టాలలో అధికారులు పాలకులు స్పందించకపోవడం సిగ్గు చేటుగా ఉందని అన్ని వర్గాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

**సర్పంచ్ వివరణ :** విద్యుత్ మోటార్‌ను రిపేరు చేయించాం. విద్యుత్ మోటార్ కు సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ పనిచేయడం లేదు. విద్యుత్ అధికారులకు విషయం తెలిపినను పంచాయతీ సెక్రెటరీ స్పందించటం లేదన్నారు.

# ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు 10వ తరగతి బోర్డు పరీక్షలు

## సీబీఎస్ఈ కీలక నిర్ణయం

**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** మొదటిసారి మంచి మార్కులు రానివారికి రెండోసారి అవకాశం ఈ ఏడాది మొదటి పరీక్ష ఫిబ్రవరిలో, రెండో పరీక్ష మేలో జరగనున్నట్టు ప్రకటన ఫిబ్రవరి పరీక్ష ఫలితాలు ఏప్రిల్‌లో, మే పరీక్ష ఫలితాలు జూన్‌లో వెల్లడిస్తామని తెలిపిన పరీక్షల కంట్రోలర్ సంయమ్ భరద్వాజ్.

# డిప్లమా ఫలితాలలో ఎస్సార్ఐటీ విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఏపీ ఎస్ బి టెట్ వారు ఏప్రిల్ 2025 లో నిర్వహించిన ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ డిప్లొమా ఫలితాలలో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఫస్ట్ ఇయర్ సివిల్ నందు ఎల్.వర్షిత 86.9,ఎస్. మహబూబ్ 69.5, ఈఈఈ నందు నవ్య 86.40, ఆర్. మాబు షరీఫ్ 81.3, కే. శివ గోవర్ధన్ రెడ్డి 79.30, మెకానికల్ లో టి.మునాఫ్ 74.3, ఈసిఈ నందు ఎస్.గులాబ్ జాన్ 94.73, ఎస్. యశస్విని 93.27, జీ. నాగ శ్వేత 89.82, సి.ఎం.ఇ నందు ఎస్.తనూజ 84.00, కె. భవ్య 81.00, జే. నిర్మల 79.00 మరియు సెకండ్ ఇయర్ ఫోర్త్ సెమిస్టర్ లో ఈఈఈ లో పి. మణికంఠ 83.10, టి ప్రశాంత్ కుమార్ 82, ఎస్ గన్న 80.00, ఈసీఈ నందు కే నందిని 94.50, కే వెంకటేశు 92.50, ఎన్ మహబూబ్ చాంద్ 91.0, సి. ఎం.ఈ నందు ఎస్ మానస 83, ఎస్ మోహన్ కృష్ణ 80, కే నబీనా చందు 77.00 శాత మార్కులు సాధించి కళాశాల మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడి లు బుధవారం అభినందించారు.

# గోపవరం మండలం టి సండ్ర పల్లిలో పొలం పిలుస్తోంది

## నాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు




**బద్వేల్ మేజర్ న్యూస్..** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం టి సండ్ర పల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమని నిర్వహించమనినాగరాజ సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా. సజ్జ పంటను పరిశీలించి మేలైన యాజమాన్య పద్ధతులు సూచించడం జరిగింది. సజ్జ పంటను పీక పురుగు ఆశించడం జరిగింది. నివారణకు కోరాజెన్ అనే పురుగు మందును లీటరు నీటికి 0.3 మిల్లీ లీటర్లు చొప్పున కలిపి పిచికారి చేయాలి అని రైతులకు సూచించారు.నవధాన్య విత్తనాల తో పీఎం డిఎస్ సాగు చేపట్టాలని తెలియ జేయడం జరిగింది. ఎకరాకు కనీసం 25 కిలోల పొటాష్ ఎరువును వాడాలి అని సూచించడం జరిగింది.అనంతరం రైతు సేవా కేంద్రం లో గ్రామ సభ నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు, విధి విధానాలు వివరించడం జరిగింది.కిసాన్ డ్రోన్స్ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. 80 శాతం సబ్సిడీపై మండలానికి ఒకటి చొప్పున కిసాన్ డ్రోన్స్ ఇవ్వడం జరుగుతోంది కావున ఆసక్తి కలిగిన రైతు బృందాలు సంబంధింత మండల వ్యవసాయ అధికారి నీ గాని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయ కులును గానీ సంప్రదించాలి. అన్నదాత సుఖీభవ పథకం లబ్ది పొందాలంటే ఫార్మర్ ఈ కే వైసీ ఫింగర్ ద్వారా చేయించుకోవాలి. ఖరీఫ్ లో సాగయ్యే ప్రతి పంటను ఈ పంట నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులు సహకరించాలి అని తెలిపారు. ప్రకృతి వ్యవ సాయ విధానాలు అవలంబించాలి అని తెలిపి ఘన జీవామృతం తయారు చేసే విధానాన్ని డెమో ద్వారా వివరించ డం జరిగింది.రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రాచాయపేట రైతు సేవా కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డ్స్ పరిశీలించడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో ప్రగతిపై లీడ్ ఫార్మర్స్ వెరిఫికేషన్ పై సమీక్షించడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఈకేవైసి పూర్తి చేసిన, ఇంకా పూర్తి కానీ రైతుల జాబితా రైతు సేవా కేంద్రంలో ప్రదర్శిం చాలని ,అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు.వరి సాగు చేస్తున్న రైతులు తప్పని సరిగా సూడో మోనాస్ ఫ్లోరిసెన్స్ అనే తెగుళ్ల మందు తో కిలో విత్తనానికి 10 గ్రాములు చొప్పున కలిపి విత్తన శు ద్ధి చేయాలని రైతులకు సూచించారు.తద్వారా విత్తనం ద్వారా, భూమి ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించ వచ్చు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిఏ విజయ్ కుమార్, ఓబయ్య, చిట్టి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సునందన,రైతులు పాల్గొన్నారు.

# మా ప్లాట్‌ను ఆక్రమించి మాపై దౌర్జన్యం

## నా ప్లాటు కబ్జా చేశారు- నా ప్లాటు నాకు ఇప్పించండి

## ప్రశ్నిస్తే అనుచరులతో కాళ్లు చేతులు విరిచేస్తామని బెదిరింపు శ్రీపతి చక్రవర్తి




**పులివెందుల మేజర్ న్యూస్** టీడీపీ నాయకుడు మా ప్లాట్ ను ఆక్రమించి మాపై దౌర్జన్యానికి దిగుతున్నాడని భూఆక్ర మణ కు పాల్పడుతున్న వ్యక్తి నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, అతడు అతడి అనుచరుల నుంచి ప్రాణహాని ఉంద ని పులివెందుల పట్టణంలోని మైత్రి లేఔట్ లో నివాసం ఉంటున్న శ్రీపతి చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం బలిజ సంఘ కార్యాలయంలో తల్లిదండ్రులతో శ్రీపతి రామమునెమ్మ, శ్రీపతి బాలుడుతో కలిసి చక్రవర్తి విలేకరులతో మాట్లాడుతూ 2008 లో పులివెందుల పట్టణం మైత్రి మున్సిపల్ లేఅవు ట్లో 10వ నెంబరు ప్లాట్ను తాము కొనుగోలు చేశామన్నారు. సదరు ప్లాట్ను టీడీపీకి చెందిన నాయకుడు ఫోర్జరీ సంతకాలతో లింకు డాక్యుమెంటు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ అదే ఆమె తోనే చేయిం చుకున్నారని ఆరోపించారు. తమ స్థలం పక్కనే ఉన్న కాల్వ భూమి కూడా ఆక్రమిం చుకుని మున్సిపల్ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడు తున్నారన్నారు. తమ స్థలంలో తాము ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డును సోమవారం రాత్రి ఆయన అనుచరు లతో వచ్చి ధ్వంసం చేశారని ఆయన వాపోయారు. దీనిపై ప్రశ్నిస్తే అనుచరులతో కాళ్లు చేతులు విరిచేస్తామని బెదిరించారని వాపోయారు. అక్రమ దందా సాగిస్తున్న అతని నుంచి తమకు రక్షణ కల్పించాలని లేదంటే తమ కుటుంబానికి ఆత్మహత్య తప్ప వేరే గతి లేదని తెలిపారు. ఈ భూకబ్జాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రినారా లోకేష్‌లు స్పందించాలన్నారు.

# ఎమర్జెన్సీ ఒక గడ్డు కాలం - ప్రిన్సిపాల్ నాగేంద్ర




**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని హరించిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం ప్రజాభిప్రాయాన్ని పొందలేదని, ఎమర్జెన్సీ దేశంలో ఒక గడ్డు కాలమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర అన్నారు. బుధవారం చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో సమ్మిదాన హత్య దివాస్ ని నిర్వహించారు. అనంతరం చరిత్ర శాఖ అధ్యాపకుడు డా. బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ 1975, ఇందిరాగాంధీ నిర్బధించిన ఎమర్జెన్సీ ఒక గడ్డు కాలమన్నారు. ప్రజల, పత్రికల స్వేచ్ఛను అపహరించి వేలాది మందిని జైల్లో నిర్బదించినట్లు తెలిపారు. 22 నెలల పాటు కొనసాగిన కాలంలో జయప్రకాష్ నారాయణ, లాల్ కృష్ణ అద్వానీ, అటల్ బీహారి వాజ్పేయి లతో పాటు ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన అనేక మంది ప్రజలను జైల్లో చిత్ర హింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుశాఖ అధ్యాపకురాలు డా. నాగలక్ష్మిదేవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఓబుల్ రెడ్డి, ప్లేస్మెంట్ అధికారి అరవింద్, అధ్యాపకులు షఫివుద్దీన్, రామకృష్ణ, సుధాకర్, లైబ్రరీయన్ మాధవ రావు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలపై అవగాహన




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని రెడ్ రిబ్బన్ క్లబ్ కో- ఆర్డినేటర్ డాక్టర్ సబిత ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభ్యాన్‌లో భాగంగా కొండుగారిపల్లె గ్రామం లో ర్యాలి నిర్వహించి, గ్రామ ప్రజలకు మత్తు పదార్థాల వలన కలిగే దుష్ఫలితాలు, వాటి వాడకం వలన సమాజనికి జరిగే నష్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపల్ ప్రకాష్‌రావు, అధ్యాపకులు శ్రీనువాసులు, పర్వీన్, నరసింహారెడ్డి, గురమ్మ, మల్లిఖార్జున, కల్యాన్ కుమార్, పిడి నరసింహా రెడ్డి, ఈశ్వ రయ్య, నగేష్ విధ్యార్థులు పాల్గొన్నారు.

# దళితుల భూమి సమస్యలను పరిష్కరించాలి

## రాయలసీమ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాము




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** దళితులు 15 సంవత్సరాలగా సాగు చేసుకున్న భూమి గత ప్రభుత్వ హయాంలో అగ్రవర్ణ కులాల వారికి ఎలా చెందినదని, రాయలసీమ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాము అన్నారు. బుధవారం దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో కడప ఆర్డీవో కార్యాలయం నందు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను పదవరోజు అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలన అంతా దాడులు దౌర్జన్యాలు అక్రమాలు అధికంగా చోటుచేసు కున్నా యని, వాటిల్లో పాత కడపకు చెందిన దళిత రైతులకు కూడా వారి భూమిని కోల్పోయారని ఇది అధికారుల వైఫల్యమేనని ఒకరికి భూమి ప్రభుత్వం కేటాయించి అందులో సాగు జరుగుతున్న తరుణంలో అదే భూమి అగ్ర కులాల వారికి ఎలా చెందుతుందని ప్రశ్నించారు. అధికారులు సర్వేరు భూమిని కొలిచి దళితులదిగా ధ్రువీకరిస్తే! మరొక పెద్ద సర్వేరు పెద్ద కులాల వారికి చెందుతుందని అనడం ఎక్కడి న్యాయమని ఆయన అన్నారు. దళితుల భూమి దళితు లకు చెందే అంతవరకు వారితో కలసి మేము ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటామని భవిష్యత్ రోజుల్లో వారికి జరిగిన అన్యాయం అన్ని కులాల వారికి జరిగిన ఆశ్చర్యపోనవసరం లేదని దళితుల దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. దీక్షలో కూర్చున్న వాళ్ల రాముడు, యల్లయ్య, వెంకటసుబ్బయ్య, దివాకర్, వీర సుబ్బయ్య. కార్యక్రమంలో దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం గౌరవా ధ్యక్షులు వెంకటేష్ మదగలం ప్రసాద్, రాయలసీమ బలిజ సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ విశ్వం, రామమునేయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని డివైఎఫ్ఐ వినతి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కుక్కల బెడద నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్ విశ్వనాథులు కోరారు. ఈ సందర్భంగా బుధ వారం వారు గోపవరం పంచాయతీ కార్య దర్శి రామకృష్ణకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని గోపవరం పంచాయతీలోని ఉప్పాగులో వీధి కుక్కల బెడద ఎక్కువైందని దీనివలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి భయభ్రాంతులకు గుర వుతున్నారని వీటిని నియంత్రించి ప్రజలకు రక్షణ కల్పించాలనికోరారు. అధికారులు సమస్యను గుర్తించి వీధి కుక్కలను నియం త్రించాలని వీటి నుండి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు.

# మంత్రి లోకేష్‌ను కలిసిన హరి ప్రసాద్



**కడప రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ కలిసి ఉమ్మ డి కడప జిల్లాలో టిడిపి కార్యకర్తలకు, బలిజ లకు న్యాయం చేయాలని, ఎక్కువ శాతం బలిజలు ఉన్న రాజంపేట నియోజక వర్గానికి ఇన్చార్జి గా తన పేరు పరిశీలించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ కార్యకర్తలకు, బలిజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# రాచాయపేట గ్రామంలో పొలం పిలుస్తోంది

**బద్వేల్ మేజర్ న్యూస్..** బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం రాచాయపేట గ్రామము లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించమని ఎం నాగరాజ బద్వేల్సహాయ వ్యవసాయ సంచాలకులు ,వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పండించిన పంటనుక్షేత్ర స్థాయిలో పర్యటించి పెసర, సజ్జ పంట లను పరిశీలించడం జరిగింది. పెసర పంట ను కంబైన్డ్ హార్వెస్టర్ తో నూర్పిడి గమనించడంజరిగింది. పంటకోతకుగంటకు రూ. 3000 చెల్లిస్తున్నట్లు రైతు శ్రీ పార్ల పల్లి మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఎకరాకు 5 నుండి 6 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్లు రైతులు తెలియజేశారు. మేరుగనాగమునీ అనే రైతు వేపగింజల సేకరణ చేయడం గమనించడం జరిగింది. వేగగింజల కషాయం సస్యరక్షణ కు, చీడ పీడల నివారిణికి ఎంత గానో దోహద పడుతుంది. ప్రతి రైతు ఈ వేప గింజలను సేకరించుకుని వాడుకోవచ్చు. అనంతరం రైతు సేవా కేంద్రంలో గ్రామ సభ నిర్వహించి అన్నదాత సుఖీభవ పీఎంకిసాన్, కిసాన్డ్రోన్స్, క్షేత్రయాంత్రీకరణ, ఉపాధి హామీ నిధులతో ఉద్యాన



పంటల సాగు, పంటల బీమా, ప్రకృతి వ్యవసాయ విధానాలు, పోలంబడి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ ఏ. విజయ రావ్, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు చిట్టి, సుబ్బయ్య, ఓబయ్య, విజయ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కుమారి నిఖిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# పలు పంచాయితీలలో చెత్త సేకరణ



**పెండ్లిమర్రి, మేజర్ న్యూస్...** గౌరవ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ఇంట్రాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం గల పంచాయితీ కార్యదర్శులు అందరికీ డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం నాడు ఉదయం ఆరు గంటలకు డైలీ కలెక్షన్ నందు పాల్గొని నోట్ కామ్ ఫోటోలు పెట్టవలెనని ఆదేశించటం వల్ల మండలంలోని మొయిల్ల కాలువ, ఇసుకపల్లి, వెల్లటూరు, పెండ్లిమర్రి, గొందిపల్లి, నందిమండలం పంచాయితీలలో పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాలలో హరిత రాయబారుల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించటం జరిగింది... ఈ సందర్భంగా వెల్లటూరు పంచాయతీ నందు డిప్యూటీ ఎం.పీ.డీ.వో. సోమశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని పరిశీలించటం విశేషం. ఆయన వెంట వెల్లటూరు పంచాయతీ సెక్రటరీ భాస్కర్ ( గ్రేడ్ 3) రమేష్ బాబు (గ్రేడ్ 6) పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

**సింహాద్రిపురం మేజర్ న్యూస్** మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా సింహాద్రిపురం మండలంలోని బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యం.ఎల్.హెచ్.పి లకు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో వెక్టర్ కంట్రోల్ , ఫ్రైడే-డ్రైడే, దోమకాటుకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు దోమకాటు వల్ల వచ్చు వ్యాదుల గురించి, అవగాహన కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడతు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలకు వెళ్ళినప్పుడు ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులపై ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులుపై అవగాహన దోమల వృద్ధిని అడ్డుకునే మార్గాలు, ఇంటి పరిసరాలు శు భ్రంగా ఉంచే విధానాలు, నీటి నిల్వలను తొలగించడం, దోమతెరాల వాడకంపై ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఇలాంటి వ్యాధులకు అత్యధికంగా గురికావచ్చునని, వారు తీసుకోవాల్సిన



జాగ్రత్తలు గురించి వివరంగా ప్రజలకు గ్రూప్ మీటింగ్‌లు పెట్టి ఆరోగ్య కార్యకర్తలు తెలియజేయాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, పి.హెచ్.యన్. పద్మావతి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** బ్రహ్మంగారిమఠం స్థానిక మండల అభివృద్ధి కార్యమునందు మండల అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన వివిధ శాఖలతో గతంలో జరిగిన పనులను జరగవలసిన పనులను గురించి చర్చించారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చాలన్నారు. మండలంలో ఉండే సమస్యలు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ సమస్యలు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర రావడంతో ఆయనను ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మల్లేపల్లి సర్పంచ్ చిలమల నారాయణ యాదవ్, సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండల రైతుల కోసం మార్కెట్ కమిటీ తరపున అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం. నూతన గోడౌన్‌ల నిర్మాణం చేపట్టి రైతులు ధాన్యం నిల్వ ఉంచుకునే



ందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారం తో కృషి చేస్తాం. మార్కెట్ యార్డ్ నూతన ఏసీ గోడౌన్ నిర్ణయం చేయాలనీ కూడ ఆలోచన చేస్తున్నాం. కార్యక్రమంలో ఎంపీడీవో వీర కిషోర్, శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, మండల స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ వేయడంతో చెయ్యి వాపు

## రెండు నెలలైనా తగ్గని వైనం

## పట్టించుకోని పిహెచ్‌సి అధికారులు

**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో నివాసముంటున్న రేణుక తన కుమారుడు స్టేలీన్ కు రెండు నెలల కిందట పదో నెలలో వేసే వ్యాక్సిన్ సచివాలయం ఏఎన్ఎం రెండు నెలల క్రిందట ఇంటి దగ్గరికి వచ్చి ఇంజక్షన్ చేతికి చేసింది. రెండు నెలల పైన వేసిన వ్యాక్సిన్ రియాక్షన్ అయిందో ఏమో కానీ వాపు మాత్రం ఇంకా తగ్గలేదు. పిల్లవానికి జ్వరం వస్తూ చేతి నొప్పితో ఏడుస్తూనే ఉన్నాడని తల్లి వాపోతోంది. వ్యాక్సిన్ చేసిన తర్వాత ఇంటి దగ్గరికి ఏఎన్ఎంలు చూసుకోవాల్సిన అవసరం ఉంది. రెండు నెలల పైన అవుతున్న చేతు వాపు తగ్గ లేదంటే వారు ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. ఈ పిల్లవానికి ఇంజక్షన్ రియాక్షన్ అయి ఉంటే చేతి లోపల ఏదైనా సమస్య వస్తే ఎవరు బాధ్యులని తల్లి వాపోతుంది. చూడాల్సిన సిబ్బంది అసలు పట్టించుకోలేదని ఆమె వాపోయింది. నిర్లక్ష్యం



గా వ్యవహరిస్తున్న ఏఎన్ఎంలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు.

# వైయస్సార్సీపి నాయకున్ని పరామర్శించిన బద్వేల్ అదనపు సమన్వయకర్త

**కలసపాడు మేజర్ న్యూస్** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు ముత్తుముల జయరామిరెడ్డిని బుధవారం బద్వేల్ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి పరామర్శించారు. ఇటీవల జయరామిరెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ కు గురి అయ్యి చికిత్స పొందారు. విషయం తెలుసుకున్న విశ్వనాథరెడ్డి జయరామిరెడ్డిని పరామర్శించి, ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయరాం రెడ్డి మంచి రాజకీయ నాయకుడని అన్నారు కార్యక్రమంలో కాశి నాయన మండలం వైఎస్ఆర్సిపి నాయకులు రంపాడు మాజీ సర్పంచ్ బుసిరెడ్డి రాజనారాయణ రెడ్డి రామాపురం మాజీ సర్పంచ్ బి బాల వెంకట్ రెడ్డి రాజుపాలెం సుబ్బారెడ్డి ఈశ్వర్ రెడ్డి రామాపురం ఓబుల్ రెడ్డి ఎల్ఐసి ముత్తుముల జంగం రెడ్డి ముత్తుముల రామసుబ్బారెడ్డి కొండా రామ సుబ్బారెడ్డి టేలికి మురళీకృష్ణ



ముత్తుముల మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# వాకథాన్ ర్యాలీని విజయవంతం చేయండి

## జాయింట్ కలెక్టర్ అదితిసింగ్

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం నిర్వహించే వాకథాన్ ర్యాలీని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఇదే అంశం పై జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 26న సాయంత్రం 4- 30 గంటలకు స్థానిక కోటిరెడ్డి సర్కిల్ నుండి ఏడు రోడ్ల కూడలి వరకు ఈగల్ (ఎలైట్ యాంటి-నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్ మెంట్) ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ప్రాధాన్యతపై స్లొగన్స్, ప్లకార్డులతో వాకథాన్ ర్యాలీని నిర్వహిస్తామని అన్నారు. డ్రగ్ రహిత జిల్లాగా, మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు, విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని సదరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

# బొల్లి మచ్చలు అంటు వ్యాధి కాదు

## జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఒకరికి సంక్రమించే అంటూ వ్యాధి కాదని జిజిహెచ్ (రిమ్స్) డెర్మటాలజి విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య పేర్కొన్నారు. ప్రపంచ విటిలిగోడే (బొల్లి మచ్చ దినోత్సవం) సందర్భంగా బుధవారం కడప జిజిహెచ్‌లోని చర్మ వ్యాధుల (డెర్మటాలజీ) విభాగంలో సంబంధిత హెచ్.ఓ.డి. డా.పెంచలయ్య ఆధ్వర్యంలో.. బొల్లి మచ్చలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లి మచ్చలు అనేవి ఒకరినుండి ఇంకొకరికి సంక్రమించే జబ్బు కాదని, వంశపారపర్యంగా కూడా వచ్చే వ్యాధి రాదని, వివాహానికి బొల్లి వ్యాధి ఎలాంటి అడ్డుకాదని వివరించారు. బొల్లి మచ్చల వలన ఒక వ్యక్తి శారీరక, మానసిక సౌరర్యంపై ఎలాంటి ప్రభావం ఉంటోబోదన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే చర్మవ్యాధుల నిపుణుల పర్యవేక్షణలో వైద్యం చేయించుకోవాలని సూచించారు. కావట్టి తెల్ల మచ్చలు, బొల్లితో ఉన్న వారి పట్ల వివక్షతను చూపకుండా.. సమాజంలో అందరితో సమానంగా ఆధరించాలన్నారు. వారిని అందరితో కలివిడిగా ఉండేలా మానసిక ధైర్యాన్నిచ్చి చికిత్స




చేయించేందుకు సహకరించాలని కోరారు. అవగాహన కార్య క్రమంలో డెర్మటాలజీ విభాగం వైద్యులు డా. సుభాషిణి, డా. నరోత్తమరెడ్డి, డా. విజయ కుమారి, డా.షాలిని, పిజి వైద్యులు, మిగతా వైదులు తదితరులు పాల్గొని ప్రజాల్లో అవగాహన పెంపొందించారు.

# మానసిక రోగి రిమ్స్‌కు తరలింపు



కడప టౌన్ మేజర్ న్యూస్: రెండు రోజుల నుండి కడప ఆర్టీసీ బస్టాండ్ లో ఉంటున్న మానసిక రోగి హసీనాను (25) ను చికిత్స నిమిత్తం కడప రిమ్స్ మానసిక వైద్య శాలకు తరలించారు. వివరాలలోకి వెళితే కడప బస్టాండ్ నందు డ్యూటీలో ఉన్న ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి మానసిక వ్యాధితో బాధపడుతున్న సదరు మహిళ పరిస్థితిని చూసి చలించారు. మానవత్వంతో ఆయనకు తెలిసిన మనోబంధు ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పుట్ట శివారెడ్డిని సంప్రదించి మహిళ పరిస్థితిని వివరించారు.ఈ విషయాన్ని చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ కు తెలియ జేసి వారి లేఖ ద్వారా హసీనా ను చికిత్స కొరకు కడప రిమ్స్ హాస్పిటల్ నందు ఉండే ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ హాస్పిటల్ నందు చేర్పించారు. కడప బస్టాండ్ ఆర్టీసీ సూపర్వైజర్ ఏడిసి నారాయణ తనవంతు సహకారం అందించారు. కాగా హసీనా వచ్చి రాని మాటల్లో తనది కర్నూలు జిల్లా బనగాన పల్లె అని చెబుతోందని ఆర్టీసీ అధికారులు తెలిపారు

# జులై 9 సార్వత్రిక సమ్మె నోటీసు అందజేత

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని,10 గంటల పని విధానం స్వస్తిపలకాలని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ తదితర డిమాండ్ల సాధనకు జులై 9న జరగనున్న దేశవ్యాపిత సమ్మెలో పాల్గోనున్నట్లు ఈ మేరకు కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి గారికి బుధవారం సమ్మె నోటీసు అందించినట్లు యూనియన్ గౌరవాధ్యక్షులు కేసీ బాదుల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు తారక రామారావు తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ షరతులు లేకుండా తల్లికి వందనంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ 36 ప్రకారం జీతాలు పెంచాలని, ఆప్కాస్ రద్దు చేసి ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ పొందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. గత 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జిఓలు జారీ చేయాలని కోరారు. 12వ పిఆర్సి వెంటనే నియమించాలని, కార్మికులకు జిఓ 1615 అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కోశాధికారి వెంకటాద్రి నాయకులు జనార్ధన రాజశేఖర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిలపై డ్రోన్ కెమెరాలతో.. శక్తి టీమ్‌ల నిఘా

## మహిళల భద్రతకు మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న శక్తి టీములు



కడప ప్రతినిధి - మేజర్ న్యూస్ నగరంలోని కళాశాలలు, పాఠశాలల సమీపంలో ఆకతాయిల ఆటకట్టించేందుకు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నారు. బుధవారం ఉదయం శక్తి టీముల ఆధ్వర్యంలో ఆయా కళాశాలలు, పాఠశాలల వద్ద బాలికలు, మహిళలకు భద్రతపై భరోసా కల్పిస్తూ అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిపై దృష్టి సారించారు. మహిళలను వేధించే ఆకతాయిలను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టారు. మహిళల భద్రత మరియు శాంతి భద్రతలను కాపాడేందుకు కడప జిల్లా పోలీసులు నిరంతరం విజిలెంట్‌గా వ్యవహరిస్తున్నారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.ఎల్లమ రాజు, ఏ.హెచ్.టి.యూ ఇన్స్పెక్టర్ జి.ఈదురు బాషా, ఎస్.ఐ లు శ్రీనివాసులు, శాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులు సమయ పాలన పాటించకుంటే.. కఠిన చర్యలు!

## మైదుకూరు నియోజకవర్గ సమీక్షలో జిల్లా కలెక్టర్ హెచ్చరిక



మైదుకూరు - మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్‌లు, అధికారులు, సిబ్బంది సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి. లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హెచ్చరించారు. బుధవారం నిర్వహించిన మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమా వేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంరక్షణ కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోంది. గ్రామాలలో పిహెచ్ సిలలో, మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో వంద శాతం మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో అధునాతన వైద్య సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రులలో కలవు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించండి. అలాకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోక తప్పదని కలెక్టర్ తెలిపారు. ఇక రైతులకు విత్తనాలు,ఎరువులు అందుబాటులో ఉండాలి. సీజ్ చేసిన ఎరువులు విక్రయించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏ గ్రామంలో అయినా రిజిస్ట్రేషన్, అగ్రిమెంట్ లేకుండా విత్తనాలను విక్రయిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులు సిబ్బందిపై చర్యలు తప్పవ న్నారు. మైదుకూరులో పాల ఉత్పత్తి ఎక్కువగా కలదు.పశు సంవర్ధక శాఖ ద్వారా పాల ఉత్పత్తి పెంపునను అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోండి. బ్యాంకుల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు పాడి పశువుల కొనుగోలు కు రుణ మంజూరు కు చర్యలు తీసుకుంటామన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు అయ్యే పథకాలుపై అవగాహన కు గ్రామ,మండల స్థాయిలో ప్రత్యేక డ్రైవ్లో భాగంగా సద స్సులు నిర్వహిస్తామన్నారు. అలకనూరు ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను సద్విని యోగం చేసుకొని ఇరిగేషన్ శాఖలో మైనర్, మేజర్ రిపేరు పనులకు చర్యలు తీసుకుంటా మన్నారు. విద్యార్థులకు ప్రతి పాఠశాలలో రుచికరమైన భోజ నం అందించుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తల్లికి వందనంనకు సంబంధించి నమోదులో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేశాం. విద్యావ్యవస్థలో ఉన్నచిన్న పాటి సమస్యలను పరిస్కరిస్తామని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పష్టం చేశారు.

# ఈనెల 26 నుండి ఆషాడ మాసం ప్రారంభం

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఈ నెల 26 నుండి ఆషాఢమాసం సందర్భంగా పూర్వాషాడ నక్షత్రంలో కూడిన పౌర్ణమి ఉన్న నెలయే ఆషాడ మాసం. ఇది సంవత్సరములో 4 వ మాసం. దీనిని శూన్య మాసమని కూడా అంటారు. వర్ష ఋతువు కూడా ఈ మాసంలోనే ప్రారంభమవుతుంది. పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ నక్షత్రాల సమీపంలోనికి వచ్చే నెల. ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటకరాశి లోనికి ప్రవేశిస్తాడు. దాంతో దక్షిణాయనం మొదలవుతుంది. ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాలకడలిపై యోగనిద్రలోకి వెళ్ళే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజును గురుపౌర్ణమిగా వ్యవహరిస్తారు. ఈ మాసంలో చేసే స్నానం, దానం, జపం, పారాయణలు, విశేష ఫలితాన్నిస్తాయి. ఆషాడంలో చేసే సముద్ర నదీ స్నానాలు ఎంతో ముక్తిదాయకాలు. ఆషాఢమాసంలో పాదరక్షలు, గొడుగు, ఉప్పు దానం చేయడం శుభకరం. ఆషాడ మాసంలోనే దక్షిణాయనం ప్రారంభమవుతుంది. కర్కాటకంలోనికి సూర్యుడు ప్రవేశించడం తోనే దక్షిణాయనం ఆరంభమవుతుంది. అంటే సూర్యుడు ఈ రాశిలో ప్రవేశించినప్పటి నుంచి తిరిగి మకర రాశిలో ప్రవేశించే వరకు దక్షిణాయనం అంటారు. ఈ ఆయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తాడు. దక్షిణాయనం పితృదేవతలకు ప్రీతికరమని కూడా చెప్పబడింది. వేదం ప్రకారం చూసినా 'అన్నం బహుకుర్వీత' అంటోంది. వ్యవసాయదారుని కృషికి అండగా భగవంతుని అనుగ్రహం తోడై వర్ష రూపంగా, ఎక్కువ పరిమాణంలో ధాన్యం పండి, ఎవరికీ జనులకి ఆకలి బాధ లేకుండా ఉండాలని పరమార్థం.

**ఈ శూన్యమాసంలో...** ఆషాఢ శుద్ధ విదియనాడు' పూరీ జగన్నాథ రథయాత్ర, ఆషాఢ శుద్ధ పంచమి 'స్కంధ పంచమి'గా ఆషాఢ శుద్ధ షష్టి 'స్కంద వ్రతము – సృమతి కౌస్తుభం' ఈనాడు వ్రతములో సుబ్రహ్మణ్యేశ్వరుని షోడపచారాలతో పూజ చేస్తారు. ఉపవాసం వుండాలి. జలం మాత్రమే పుచ్చుకోవాలి. కుమార స్వామిని దర్శించాలి. ఆషాడ శుద్ధ సప్తమి – మిత్రాఖ్య భాస్కర పూజ అని నీల మత పురణము. ద్వాదశ సప్తమీ వ్రతము. చతుర్వర్గచింతామణి. ఆషాడ శుద్ధ అష్టమి – మిహషఘ్ని పూజ, స్మృతి కౌస్తుభం, ఆషాడ శుద్ధ నవమి – ఐంద్రదేవి పూజ, ఆషాడ శుద్ధ దశమి – శాకవ్రత మహాలక్ష్మి వ్రతారంభము. ఆషాఢ శుద్ధ దశమి.. మహాలక్ష్మి వ్రతం. ఈ రోజును మహాలక్ష్మి వ్రతారంభంగా చెప్తారు. దధి వ్రతారంభం అంటారు. ఈనాడు మహాలక్ష్మి పూజ చేసి ఒక నెల ఆకుకూరలు తినటం మానేసి ఆకుకూరలు దానం చేయాలి. ఈ రోజును చాక్షుషమన్వాంతరాది దినము అంటారు. ఈ మాసంలో జగన్నాథుని రథయాత్ర, స్కంద పంచమి, తొలి ఏకాదశి, గురు పౌర్ణమి లాంటి ప్రత్యేకమైన విశిష్ట పండుగలతో పాటుగా, 'దక్షిణాయన పుణ్యకాలం' కూడా ప్రారంభమవుతుంది.

### శూన్యమాసం అంటే?

జ్యోతిష్య శాస్త్ర ప్రకారం సూర్యుడు నవగ్రహాలకు రాజు. అసలు జ్యోతిషంలో ఒక్క గ్రహం రాశి మారటానికి ఒక్కో కాల వ్యవధి ఉంటుంది. అంటే రవికి నెల రోజులు.. ఇలా ప్రతి గ్రహానికి కొంత కాల పరిమితి వుంటుంది. అయితే ముఖ్యంగా సూర్యుడు నెలకి ఒక్కో రాశి చొప్పున (మేషాది మీనరాశులు) 12 రాశులలోనూ 12 నెలలు సంచరిస్తే.. సంవత్సర కాలం పూర్తవుతుంది. సూర్యుడు మేషరాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'మేష సంక్రమణం' అని, సూర్యుడు వృషభ రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'వృషభ సంక్రమణం' అని, సూర్యుడు మిథున రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'మిథున సంక్ర మణం' అని, సూర్యుడు కర్కాటక రాశి ప్రవేశాన్ని జ్యోతిష పరిభాషలో 'కర్కాటక సంక్రమణం' అని. ఇలా ఏయే రాశుల్లో ప్రవేశిస్తే ఆయా సంక్రమణ కాలంగా చెబుతారు. ఈ మాసంలోనే త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురు పూర్ణిమ కూడా. దీనినే వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు. ఆషాడ శుద్ధ విదియ నాడు పూరీ జగన్నాథ, బలభద్ర, సుభద్ర రథయాత్ర కన్నుల పండుగగా జరుపుతారు. ఆషాడ శుద్ద పంచమి స్కంధ పంచమిగా చెప్తారు. సుబ్రమణ్యస్వామిని ఈ రోజు అత్యంత భక్తి శ్రద్దలతో పూజిస్తారు. ఆషాడ షష్ఠిని కుమార షష్ఠిగా జరుపుకొంటారు.ఆషాడ సప్తమిని భాను సప్తమిగా చెప్పబడింది. ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న ప్రభాకరుడు 3 నెలలు తర్వాత మధ్యకు చేరుకుంటాడు. ఆ రోజున పగలు, రాత్రి, నిమిషం ఘడియ విఘడి యల తేడా లేకుండా సరిసమానంగా ఉంటాయి. ఆషాడ శుద్ద ఏకాదశి ని తొలి ఏకాదశి అని శయన ఏకాదశి అని అంటారు. ఈ రోజు నుంచే చాతుర్మాస వ్రతం మొదలవుతుంది. దీనినే మతత్రయ ఏకాదశి అని అంటారు. ఆషాడ మాసంలోనే తెలంగాణా ప్రాంతంలో సంప్రదాయబద్దమైన బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్దలతో జరుపుకొంటారు. మహంకాళి అమ్మవారి కోసం తయారు చేసే భోజనాన్ని బోనంగా చెప్తారు. దీనిని అమ్మవారికి నివేదన చేసే పర్వదినాన్నే బోనాలు అంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం లో ఈ పండుగ అత్యంత వైభ వంగా జరుపుకొంటారు. సమస్త జగత్తుకు కారణమైనటువంటి అమ్మవారిని భక్తి శ్రద్దలతో పూజిస్తారు. అన్నం, బెల్లం, పెరుగు, పసుపు నీళ్ళు, వేపాకులు ఈ బో నంలో ఉంటాయి. ఇక వ్యవసాయ పనులన్నీ ఈ మాసంలోనే రైతులు ప్రారంభిస్తారు. చైత్ర వైశాఖ మాసాలలో వ్యవసాయపు పనులు ఉండవు. కాబట్టే ఈ సమయంలోనే వివాహాది శుభముహూర్తాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రోజుల్లో కొత్తగా పెళ్లి అయిన అబ్బాయి ఆరు నెలల కాలం అత్తా గారి ఇంట్లో ఉండే సం ప్రదాయం ఉండేది. కష్టపడి వ్యవసాయపు పనులు చేయవలసిన యువకులు అత్తవారింట్లో కూర్చొని ఉంటే, సకాలంలో జరగాల్సిన పనులు జరగవు. వర్షాల కు తగినట్లుగా విత్తనాలు చల్లుకొనే రోజులు అవి. ఇప్పటి లాగ కాలువల ద్వారా నీరు లభించేది కాదు. సరైన సమయంలో విత్తనాలు చల్లక పోతే సంవత్సర మంతా దారిద్ర్యంతో బాధ పడవలసిందే. అందుకే కొత్త కోడలు పుట్టింట్లోనే ఉండాలి. అల్లుడు అత్తవారింటికి వెళ్ళకూడదు అనే నియమం విధించారు పెద్ద లు. ఇంటి ధ్యాసతో పనులు సరిగా చేయరని ఆషాడమాస నియమం పెట్టారు. అంతేకాకుండా, అనారోగ్య మాసం ఆషాడం. కొత్త నీరు త్రాగటం వల్ల చలి జ్వరాలు, విరోచనాలు, తలనొప్పి మొదలైన వ్యాధులు వచ్చే సమయం, స్త్రీలు గర్భం ధరించడానికి మంచి సమయం కాదు, అనారోగ్య దినాలలోను అశుభ సమయాల లోను, గర్భధారణ జరిగితే ఉత్తమ సంతానం కలగదనే నమ్మకం కూడా ఉంది. ఇన్ని కారణాల వల్ల ఆషాడమాసాన్ని కొన్ని పనులకు నిషిద్ధం చేశారు మన పెద్దలు.

# నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కప్పం కోసమే తన భూమిలో నిర్మాణాలు ఆపారు - ఎంపిపి శేఖర్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కప్పం కోసమే తన భూమిలో నిర్మాణాలు ఆపారని ఎంపిపి శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని తన పది సెంట్ల భూమిలో తమ నిర్మాణాలను శివచంద్రారెడ్డి డైరెక్షన్ లోనే 19వ వార్డు కౌన్సిలర్ మునీర్ తొలగించే యత్నం చేశారని, జేసీబి కూడా శివచంద్రారెడ్డి దే అని ఆరోపించారు. తన భూమిని నకిలీ డాక్యుమెంట్ లతో ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. వారు 1980లో ఆ భూమి నరసింహులు అనే వ్యక్తి బషీర్ అహ్మద్‌కు విక్రయించారని, తర్వాత వీరు కొన్నట్టు నకిలీ డాక్యుమెంట్ సృష్టించారని అందులో వారు పొందుపరిచిన డాక్యుమెంట్ నెంబర్ 547/1980 బుర్రసాధు మఠంలోని చేనేత కులస్థుని ఆస్తిగా రిజిస్ట్రార్ కార్యాలయంలో వుందని, అదేవిధంగా డాక్యుమెంట్ రైటర్ పెరుగు కొండయ్య రెన్యువల్ కూడా 1985లో చేసుకున్నారని, 2000 రూపాయల సబ్ రిజిస్ట్రార్ విలువకు 500 రూపాయల స్టాంప్ ఎవరైనా వాడతారా అని ప్రశ్నించారు. ఇటీవల కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తనపై పలు విమర్శలు చేశారని, తనపై విమర్శలు చేసే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. తాను 2002లో తిరుపతిలో సర్వెంట్‌గా పని చేశానని, 1997లో తాను సోములవారిపల్లె పంచాయతీ లో కరస్పాండెంట్‌గా స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారని, 2006 ఎన్నికలలో తనకు ఎంపీటీసీ గా అవకాశం ఇవ్వాలని చూసి తర్వాత పలు కారణాల వలన ఇవ్వలేని కారణంగా ఆయనే తనకు రేషన్ డీలర్ గా అవకాశం కల్పించడంతో పాటు తన షాపుని ప్రారంభించారని గుర్తు చేశారు. తరువాత కాలంలో తాను సోములవారిపల్లె పంచాయతీ సర్పంచిగా, ప్రస్తుతం ఎంపిపిగా వున్నానని, తాను అవినీతికి పాల్పడే వ్యక్తిని కాదని, అనుమానం వుంటే ఆయన సన్నిహితుడు జనార్ధనరెడ్డి ద్వారా తెలుసుకోవాలని శివచంద్రారెడ్డికి సూచించారు. గండికోట మునక సమయంలో పునరావాసానికి తనకు అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 6లక్షల 75 వేల రూపాయలు అందించారని వివరించారు. ఆయన తనపై చేసిన ఆరోపణలను



వారి ప్రభుత్వంలో న్యాయపరంగా విచారించాలని స్పష్టం చేశారు. తన గోదాముకు విద్యుత్ ఎన్ఓసి లేదని శివచంద్రారెడ్డి ఆరోపించడంలో నిజం లేదన్నారు. గతంలో శివచంద్రారెడ్డి తమ పార్టీలో వున్న సమయంలో జగన్ అపాయింట్మెంట్ కోరగా, అతనికి అపాయింట్మెంట్ ఇచ్చేందుకు అతని అవినీతి కారణంగా జగన్ తిరస్కరించారని వివరించారు. ఒక పంచాయతీ సర్పంచి గ్రామానికి సేవ చేస్తూ, గ్రామస్థుల సమస్యలు తీర్చాలే కానీ నియంతలా వ్యవహరిస్తూ వారి భూములను ఆక్రమించడం ఏమాత్రం సరి కాదన్నారు. కొత్తపల్లి పంచాయతీ లో చాలామంది భూములను శివచంద్రారెడ్డి ఆక్రమిస్తే వారు ఆయనతో వాగ్వాదాలకు దిగలేని స్థితిలో తక్కువ మొత్తానికి విక్రయిస్తున్నారని ఆరోపించారు. వెంచర్లు వేసిన భూమిలో శివచంద్రారెడ్డి అక్రమంగా గడ్డి కయ్యల విక్రయం చేస్తున్నారన్నారు. ఆయన తెప్పించుకున్నారని, దాదాపు 250 కోట్ల రూపాయల ఆస్తిని ఆయన సర్పంచ్ అయ్యాక సంపాదించారని విమర్శించారు. శివచంద్రారెడ్డి తనపై చేసిన ఆరోపణలపై ఆయన కాణిపాకమే కాక మరో చోట అయినా ప్రమాణం చేస్తే తాను, తన భార్య, చిన్న కుమారుడు కూడా ప్రమాణానికి సిద్దమని తెలిపారు. స్థలం, తేదీ, సమయం ఆయనే తెలపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సతీమణి, సోములవారిపల్లె సర్పంచ్ ప్రశాంతి, కుమారుడు శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# డిఎస్సీ కొత్త హాల్ టికెట్లు విడుదల



కడప ఎడ్యుకేషన్. మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 20, 21 తేదీల్లో జరగాల్సిన మెగా డీఎస్సీ పరీక్షలను జులై 1, 2 తేదీలకు మార్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మార్పు చేసిన పరీక్ష కేంద్రాలు, పరీక్ష తేదీలకు సంబంధించి కొత్త హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. అభ్యర్థులు కొత్త హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు.

# జిజిహెచ్ లో తొలగించిన కార్మికులను విధులకు తీసుకోవాలి

## సిఐటియు డిమాండ్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: రిమ్స్ జిజిహెచ్ నందు పనిచేస్తున్న అకారణంగా కార్మికులను తొలగించడాన్ని నిరసిస్తూ, రేపు జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, శ్రీనివాస్ ల రెడ్డి కోశాధికారి లక్ష్మీదేవి లు ఓ సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు ముఖ్యంగా అనేకసార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ గారు, జెసి గారు తీసుకోవాలని లేబర్ అధికారుల ద్వారా ఆదేశాలు ఇచ్చినప్పటికీ, జిల్లా అధికారుల మాట రిమ్స్ అధికారులు ఖాతరు చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. కాంట్రాక్టర్ బాల నారాయణరెడ్డి జిల్లా అధికారుల మాట ఖాతరు చేయకపోవడం దుర్మార్గమని తెలిపారు. రెడ్డి ఏజెన్సీనీ బ్లాక్ లిస్టో పెట్టినప్పటికీ బాల నారాయణ రెడ్డికి రిమ్స్ అధికారులు కంటిన్యూ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కార్మికుల రక్తం తాగుతున్న బాల నారాయణరెడ్డి కి రిమ్స్ అధికారులు వత్తాసు పలకడం అన్యాయం అని తెలిపారు. రిమ్స్ లో ఉన్న అధికారులకు, జిల్లా అధికారుల కన్నా బాల నారాయణ రెడ్డి మాట ముఖ్యం అన్నట్టుగా ముద్దుగా పనిచేస్తున్నారని ఆరోపించారు. సక్రమంగా పీఎఫ్ ,ఈఎస్ఐ ,మినిమం వేతనం ఇయకున్నా రిమ్స్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణమని తెలిపారు .ఇలాంటి ఘాతుకానికి, మోసానికి పాల్పడుతున్న బాల నారాయణరెడ్డిని ఎస్సీ ఎస్టీ కేసు పెట్టి, తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలగించిన ముగ్గురు కార్మికులను విధుల్లోకి తీసుకొని, బాల నారాయణరెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని రేపు జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

# ఏపీలో ప్రభుత్వ బడుల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : ఏపీలోని ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచడం లక్ష్యంగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టాలని సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఆదేశాలిచ్చారు. విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు బడి మానేసిన పిల్లలను తిరిగి చేర్పించాలన్నారు. ఇందుకోసం ఇంటింటి సర్వే చేపట్టాలని, జూలై 12వరకు డ్రైవ్ కొనసాగాలని ఆదేశించారు. 6–14 ఏళ్ల పిల్లలను కచ్చితంగా బడుల్లో చేర్చడం ఈ డ్రైవ్ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో అంగన్వాడీలకు గుడ్ న్యూస్

## వారికి నెలకు రూ.11,500



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఏపీలో మినీ అంగన్వాడీలకు శుభవార్త. వారిని ప్రధాన అంగన్వాడీలుగా అప్ గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రధాన అంగన్వాడీలకు రూ.11,500 గౌరవ వేతనం అందించనుంది. ప్రస్తుతం మినీ అంగన్వాడీలకు రూ.7 వేలు వేతనం అందుతోంది. కాగా, కొత్తగా 4,687 మంది సహాయకులను నెలకు రూ.7,000 జీతం చెల్లించి నియమించనుంది. ఇందుకోసం ప్రభుత్వానికి రూ.64.67 కోట్ల ఖర్చు కానుంది.